మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి

ప్రమాణం చేసిన ఫడ్నవీస్

డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్

› 11



నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో

› 11


శుక్రవారం FRIDAY 6.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 181 ‖ వెల (Price) రూ.6.50

పంచమి

శుక్రవారం, సూర్యోదయం: 6-33, సూర్యాస్తమయం: 5-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: పంచమి పగలు 12-08 వరకు. నక్షత్రం: శ్రవణం సాయంత్రం 5-18 వరకు. వర్జ్యం: రాత్రి 9-14 నుంచి రాత్రి 10-48 వరకు. రాహుకాలం: ఉదయం 10-43 నుంచి పగలు 12-07 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-47 నుంచి ఉదయం 9-31 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-29 నుంచి పగలు 1-13 వరకు. అమృతకాలం: ఉదయం 6-57 నుంచి ఉదయం 8-33 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline










ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు చెలరేగిపోయారు. వివిధ కారణాలు చూపుతూ బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు. గురువారం ఉదయం నుంచీ రాత్రివరకు సాగిన ఉద్రిక్త పరిణామాలకు సంబంధించిన దృశ్యాలివి. 1) బంజారాహిల్స్ పోలీసులు తనను రిమాండ్‌కు తరలిస్తుండగా 'జై తెలంగాణ' అని నినదిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి. 2) కౌశిక్ ఇంటికి వచ్చిన మాజీమంత్రి హరీశ్‌రావును బలవంతంగా అరెస్టు చేసి గచ్చిబౌలి ఠాణాకు తరలిస్తున్న పోలీసులు 3) మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డిని అరెస్టు చేసి లాక్కెళ్తున్న పోలీసులు 4) గచ్చిబౌలిలో ఆందోళనకు దిగిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

బుకాయింపు! దబాయింపు! బనాయింపు! — తెలంగాణలో ఇప్పుడు నడుస్తున్నదిదే!

అడిగితే కేసు! ప్రశ్నిస్తే అరెస్ట్! నిలదీస్తే నిర్బంధం — తెలంగాణ ఇప్పుడు చూస్తున్నదిదే!

# తెలంగాణలో కాంగ్రెస్ ఎమర్జెన్సీ

బీఆర్ఎస్ నేతలపై పోలీసుల దమనకాండ

30 మందికిపైగా అరెస్ట్

## రేవంత్ సర్కార్ నిర్బంధకాండ

- హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్
- సీఎం రేవంత్‌పై ఫిర్యాదు చేసేందుకు ఠాణాకు వెళ్లిన ఎమ్మెల్యేపై ఉల్టా కేసు
- పోలీస్‌స్టేషన్లోకి చొరబడ్డారని ఆరోపణ
- ఇంటి తలుపులు బద్దలు కొట్టి కౌశిక్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- బంజారాహిల్స్ స్టేషన్‌కు తరలింపు
- అదేమని నిలదీసినందుకు మాజీ మంత్రులు హరీశ్, జగదీశ్‌రెడ్డి సహా ముఖ్య నేతల అరెస్ట్
- హరీశ్‌రావుతో కానిస్టేబుల్ ఓవరాక్షన్
- గచ్చిబౌలి, రాయదుర్గం ఠాణాల్లో నిర్బంధం
- 12 గంటలకుపైగా కొనసాగిన ఉద్రిక్తత
- ఠాణాల వద్ద శ్రేణుల ఆందోళన.. లాఠీచార్జ్!
- కౌశిక్‌కు బెయిల్ మంజూరు చేసిన జడ్జి

హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ) /బంజారాహిల్స్/శేరిలింగంపల్లి/కొండాపూర్ : తెలంగాణలో మళ్లీ ఉద్యమకాలం నాటి పరిస్థితులు దాపురించాయి. ఎక్కడికక్కడ అక్రమ నిర్బంధాలు, అరెస్టులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రశ్నించినా.. నిలదీసినా కేసులు పెట్టి లోపలేసే దుస్థితి వచ్చింది. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలపై అధికార పార్టీ కక్షసాధింపు చర్యలకు దిగుతున్నట్టు తాజా పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. ఎక్కడివారిని అక్కడే పోలీసులను ముందుపెట్టి అక్రమ అరెస్టులు చేయిస్తుండటం, › 2వ పేజీలో

నిర్బంధకాండ.. కాంగ్రెస్ ఏడో గ్యారెంటీ!

నియంతస్వామ్యం.. దాని ట్రేడ్‌మార్క్ పాలసీ!

## ఇందిరమ్మ రాజ్యమంటే.. 'ఎమర్జెన్సీ' రాజ్యమే!!

ఎగవేసిన ఒక్కొక్క హామీ నైలాన్‌తాడులా మెడకు చుట్టుకుంటున్నది. దగాపడిన ప్రతి సెక్షన్ దండు కడ్తున్నది. అన్నివర్గాల్లో అసంతృప్తి అగ్నిపర్వతంలా మరుగుతున్నది. అడుగడుగునా సర్కారు వైఫల్యం కనిపిస్తున్నది. ప్రజాపాలనలో ప్రజలు రోడ్డెక్కని రోజే లేదు. అందుకే, 'అధికారం' గుండెల్లో దడ పుడుతున్నది. ప్రశ్నిస్తే చాలు తట్టుకోలేకపోతున్నది. బీఆర్ఎస్ మరింత బలపడుతున్న సంకేతాలతో కడుపులో దుగ్ధ రగులుతున్నది. తిట్లతో ఆ అసహనం తగ్గేలా లేదు. మొత్తం బీఆర్ఎస్ పార్టీనే జైల్లో వేయాలన్నంతగా ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతున్నది. అందుకే కేసుల కుట్రలకు పాల్పడుతున్నది.

### పాలన గాలికే! ప్రశ్నిస్తే జైలుకే!

ఒకవైపు ఏడాది ఉత్సవాలు.. మరోవైపు ఎన్‌కౌంటర్లు, ఎమర్జెన్సీ దృశ్యాలు.. ప్రతిపక్షం సలహాలివ్వాలని ముఖ్యమంత్రి వేదికలపై నీతులు చెప్తారు. కానీ తప్పుల్ని ఎత్తిచూపితే మాత్రం కేసులు పెడ్తారు. బయటకురాకుండా గృహనిర్బంధం చేస్తారు. అయినా మాట్లాడితే.. అరెస్టు చేసి లోపలేస్తారు. లగచర్ల రైతు తిరుగుబాటుకు బీఆర్ఎస్‌తో ముడిపెట్టారు. సంబంధం లేని పట్నంను 20 రోజులు జైల్లో పెట్టారు. గురుకులాలను గాలికొదిలేశారు. పైగా బీఆర్ఎస్‌దే కుట్ర అంటారు. పరిశీలనకు వెళ్తే అడ్డగిస్తారు. ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారు. కేటీఆర్‌పై పదులసంఖ్యలో కేసులు! హరీశ్‌పై తప్పుడు ఎఫ్ఐఆర్‌లు! బీఆర్ఎస్ శ్రేణులపై లెక్కకుమించి నిర్బంధాలు!

తనపై నిఘా పెట్టారని, ఫోన్ ట్యాప్ చేస్తున్నారని కౌశిక్ ఫిర్యాదు ఇస్తే ఆయనపైనే ఉల్టా కేసు!

ఎట్లా అరెస్ట్ చేస్తారని స్టేషన్‌కు వెళ్తే హరీశ్ సహా నేతల అరెస్ట్!

ఈ తప్పుడు కేసులేందని ధర్నా చేస్తే బీఆర్ఎస్ నాయకులపై లాఠీచార్జి!

ఇదేం పద్ధతి అని ఆందోళన చేపడితే వారిపైనా పోలీస్ కేసులు!

### ఇది ప్రజాపాలనా? నిర్బంధ పాలనా?



బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టును నిరసిస్తూ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ వద్ద ధర్నాకు దిగిన మహిళా నాయకులు సుశీలారెడ్డి, కీర్తిలతను బలవంతంగా అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

## చట్టం కాంగ్రెస్ చుట్టమా?



- గాంధీభవన్లో ఎఫ్ఐఆర్‌లు తయారవుతున్నయి
- పోలీస్‌స్టేషన్లు కాంగ్రెస్ కార్యాలయాలయ్యాయి
- ఎవర్ని అరెస్టు చేయాలో గాంధీభవన్‌లోనే డిసైడ్
- రాష్ట్రంలో ఉన్నది ప్రజాపాలన కాదు.. రాక్షస పాలన
- పోలీస్‌రాజ్యం చేసిన ఏ ప్రభుత్వమూ నిలబడలే
- ఎమర్జెన్సీ పాలనను కూకటివేళ్లతో పెకిలించారు
- 12 గంటలైనా కౌశిక్‌కు బెయిల్ ఎందుకు ఇస్తలేరు?
- పోలీస్ కమిషనర్ ఆనంద్, డీజీపీ సమాధామివ్వాలి
- బీఆర్ఎస్ నేతలందరినీ వెంటనే విడుదల చేయాలి
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారాయని, గాంధీభవన్‌లో ఎఫ్ఐఆర్‌లు తయారవుతున్నాయని, ఎవరిని అరెస్టు చేయాలో అక్కడే నిర్ణయిస్తున్నారని ఆరోపించారు. రేవంత్ పాలన ఇందిరాగాంధీ రాజ్యంలోని ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నదని విమర్శించారు. పోలీసులతో రాజ్యమేలిన ఏ ప్రభుత్వం కూడా ముందుకుపడలేదని గుర్తుచేశారు. గురువారం ఉదయం కౌశిక్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసులు ఆయనను అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌కు తరలించారు. రాత్రి 8 గంటల సమయంలో విడుదల చేశారు. అనంతరం ఆయన › 2వ పేజీలో



## పోలీసులా...ప్రైవేటు సైన్యమా?

గచ్చిబౌలి, బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్లలో కొందరు పోలీసులు బౌన్సర్లను తలపించారు. బీఆర్ఎస్ నేతల అరెస్టు నేపథ్యంలో వందల సంఖ్యలో మోహరించిన పోలీసులు.. పెద్ద కర్రలు చేతబట్టుకొని భయభ్రాంతులకు గురిచేశారు. పోలీసులని కనిపించేలా క్యాప్‌లు, బ్యాడ్జీలు ఏమీ లేకపోవడంతో వారు పోలీసులేనా అనే అనుమానం బీఆర్ఎస్ నాయకులు వ్యక్తంచేశారు. వారంతా ఓ ప్రైవేట్ సైన్యంలాగా పోలీసులకు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య అడ్డుగా నిలిచారు. బౌన్సర్ల తరహా డ్రెస్ కోడ్ ఉన్న ఆ పోలీసుల చేతుల్లో పొడవాటి వెదురుకర్రలు ఉన్నాయి. ఏ క్షణమైనా వాటితో లాఠీచార్జి చేసేలా తమకు ఆదేశాలు ఉన్నాయని, ఎవరూ ఆందోళన చేసే సాహసం చేయొద్దని వారు బెదిరించినట్టు పలువురు నాయకులు తెలిపారు. - హైదరాబాద్, నమస్తే తెలంగాణ

## 80 ఏండ్ల వృద్ధుడిపైనా కేసు

- అరెస్టులకు నిరసనగా రేవంత్ దిష్టిబొమ్మ దహనం
- నర్సంపేటలో బీఆర్ఎస్ ఆందోళనపై ఉక్కుపాదం
- బస్సు అద్దం పగులగొట్టారంటూ పలువురిపై కేసు



నర్సంపేట, డిసెంబర్ 5 : ఎమ్మెల్యేల అరెస్టును ఖండిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేటలో నిరసనకు దిగిన వారిలో 80 ఏండ్ల వృద్ధుడిపైనా పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగడంతో బస్సులు నిలిచిపోయాయి. ధర్నా చేస్తున్న వారిలో ఒకరు బస్సుపై రాయి విసరడంతో అద్దం పగిలిపోయింది. ఆ తరువాత బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా, పోలీసులు అడ్డుకొని, అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు › 3వ పేజీలో


